





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 21 సెప్టెంబర్ 2025 పేజీలు 8


# అమ్మవారి సంబరాలకు సర్వం సిద్ధం




- దసరా ఉత్సవాలకు కనీసం 20 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా
- ఆ స్థాయిలోనే అన్నింటా పకడ్బందీ ఏర్పాట్లు
- 35 సెక్టార్లలో మూడు షిఫ్ట్‌ల్లో ప్రత్యేక బృందాలు
- 24x7 సేవలందించే కమాండ్ కంట్రోల్ కేంద్రం
- సాధారణ భక్తుల సౌకర్యార్థం రూ. 500 దర్శనాలు రద్దు
- ఏఐ టెక్నాలజీతో క్యూ లైన్లలో భక్తుల రద్దీపై నిరంతర పర్యవేక్షణ
- స్వీయ నియంత్రణతో సమష్టిగా ఉత్సవాలను విజయవంతం చేద్దాం
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భద్రతా ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు

**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే దసరా మహోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని.. కనీసం 20 లక్షల మంది భక్తులు ఈసారి ఉత్సవాలకు వచ్చే అవకాశముందని.. ఆస్థాయిలో ఏర్పాట్లు ఉన్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు తెలిపారు. దసరా మహోత్సవాలు–2025పై శనివారం కనకదుర్గమ్మ ఆలయం మహా మండపం ఆరో అంతస్తులో కలెక్టర్ లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, ఈవో వీకే శీనానాయక్.. ఆలయ పండితులు, అధికారులతో కలిసి మీడియా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ 2

## రూల్ మైండ్‌తో విధులు నిర్వహిస్తున్న ఎస్పీ

**అందరికి ఒకేలా చట్టాన్ని అమలు అయ్యేలా చూడాలి : మాజీ మంత్రి పేర్నినాని**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం మచిలీపట్నంలో వైసీపీ చేపట్టిన చలో మెడికల్ కాలేజ్ కార్యక్రమంలో పోలీసుల వైఖరి పట్ల మాజీ మంత్రి పేర్నినాని స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ చర్యలు స్వాగతిస్తున్నామన్నారు. రూల్ మైండ్‌తో విధులు నిర్వహిస్తున్న ఎస్పీ 2

విజయవాడను ఎల్లప్పుడూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో..

## ముందంజలో ఉంచాలి

**ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు**




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ ఎల్లప్పుడూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో ముందంజలో ఉంచాలని ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం అజిత్ సింగ్ నగర్ ఎంకే బేగ్ స్కూల్ వద్ద విజయవాడ మిగతా 2లో...



మనం ఆరోగ్యంగా ఉండాలంటే...

## పర్యావరణం బాగుండాలి

**మంగినపూడి బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచుకుని పర్యావరణాన్ని పరిరక్షించాలి**

**కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంగినపూడి బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచుకుని పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ తీర ప్రాంత పరిశుభ్రత దినోత్సవం లో భాగంగా పర్యావరణం కోసం జీవనశైలి – సేవా పర్వ్ 2025 పేరుతో మంగినపూడి బీచ్ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ తొలుత బీచ్‌లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు, నగరపాలక సంస్థ, ఆక్వా పరిశ్రమలలో పనిచేస్తున్న ఉద్యోగులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉండాలంటే మన చుట్టుపక్కల ఉన్న పర్యావరణం బాగుండాలన్నారు.మనం పర్యావరణము నుండి గాలి పీల్చుకుంటున్నామని పర్యావరణం శుభ్రంగా ఉంటే మనకు ఎటువంటి జబ్బులు రావన్నారు.తన చిన్నతనంలో ఇంటి నుండి మార్కెట్‌కు వచ్చినప్పుడు చేతిలో సంచి తీసుకొని వచ్చే వారమన్నారు. అదే ఏదైనా ఒక హోటల్ కి పార్సల్ కోసం వెళితే ఒక స్టీల్ టిఫిన్ బాక్స్ మిగతా 2లో...

# అమ్మవారి సంబరాలకు సర్వం సిద్ధం



(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ ఎంతమంచి భక్తులు వచ్చినా ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఈసారి ఏర్పాట్లు చేశామని.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగించుకుంటూ సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ వినూత్న విధానాలతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో అమ్మవారి దర్శనం మధురానుభూతిని కలిగించేలా ఏర్పాట్లు చేశామన్నారు. సామాన్య భక్తులను దృష్టిలో ఉంచుకొని రూ. 500 టికెట్‌ను రద్దు చేశామని.. అదేవిధంగా రద్దీ ఎక్కువగా లేని ఉదయం ఏడు నుంచి 9 గంటల మధ్య, సాయంత్రం మూడు నుంచి ఐదు గంటల మధ్య వీఐపీ దర్శనాలు ఉంటాయని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులకు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. వినాయక గుడి నుంచి.. టోల్ గేట్ ద్వారా కొండపైకి వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకునేందుకు ఏర్పాటుచేసిన క్యూలైన్లతోపాటు ఇతర క్యూలైన్లలో ప్రతి 100 మీటర్లకు క్యూఆర్ కోడ్‌తో ఫీడ్ బ్యాక్ తెలిపేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి 50 మీటర్లకు ఒక అత్యవసర ద్వారాన్ని ఏర్పాటుచేసినట్లు వివరించారు. 90 శాతానికి పైగా సంతృప్తి స్థాయి నమోదయ్యేలా క్యూలైన్లలో వేచిఉండే సమయాన్ని బాగా తగ్గించేందుకు కృషిచేస్తున్నామన్నారు. మోడల్ గెస్ట్‌హౌస్ లోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి 500 సీసీటీవీలను అనుసంధానించినట్లు కలెక్టర్ తెలిపారు.

**కృత్రిమ మేధతో క్యూలైన్ల పర్యవేక్షణ**

కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతతో క్యూలైన్లను నిరంతరం పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. మూలానక్షత్రం రోజున ముఖ్యమంత్రి అమ్మవారికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. మొత్తం ప్రాంతాన్ని 35 సెక్టార్లుగా విభజించి.. ఒక్కో సెక్టారుకు రెవెన్యూ, వీఎంసీ, పోలీస్.. ఇలా వివిధ శాఖల అధికారుల బృందాలను నియమించామని వివరించారు. 100 మీ. – 500 మీ. పరిధిలోని సెక్టార్‌లో ఏ సమస్య ఎదురైనా ఈ బృందాలు తక్షణం స్పందించి సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటాయని.. కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సమాచారం అందిస్తాయని వివరించారు.

అందరం సమష్టిగా పనిచేసి దసరా మహోత్సవాలను విజయవంతం చేద్దామని.. ఈ ప్రక్రియలో మీడియా భాగస్వామ్యం చాలా కీలకమని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ మంత్రుల బృందం సూచనలను పరగణనలోకి తీసుకొని ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా చేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**స్వీయ నియంత్రణతో సమష్టిగా కృషిచేద్దాం..**

దసరా మహోత్సవాల మహా యజంలో భాగమవుతున్న ప్రతిఒక్కరూ స్వీయ నియంత్రణతో సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని.. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భద్రతా ఏర్పాట్లు చేశామని సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు తెలిపారు. గతేడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. పార్కింగ్, హోల్డింగ్ పాయింట్లు, రవాణా, శాంతిభద్రతల పరిరక్షణ.. ఇలా ప్రతి అంశంలోనూ కొండపైన, కొండ కింద ప్రాంతాల్లో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని సీపీ రాజశేఖరబాబు తెలిపారు.

వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం.. చాలా ముఖ్యమైన పారిశుద్ధ్యం, మినరల్ వాటర్ పంపిణీ, మరుగుదొడ్లు వంటి వాటికి సంబంధించిన ఏర్పాట్లను వివరించారు. 40 పాయింట్లలో 25 లక్షల వాటర్ బాటిళ్లను సిద్ధంగా ఉంచనున్నట్లు తెలిపారు. మూడు షిఫ్టుల్లో 1,600 మంది సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొననున్నారని తెలిపారు. 405 మొబైల్ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేసినట్లు ధ్యానచంద్ర వెల్లడించారు.

ఆలయ ఈవో వీకే శీనా నాయక్.. లడ్డూ ప్రసాదాల తయారీ, విక్రయ కేంద్రాలు, అన్న ప్రసాదం అందించేందుకు చేసిన ఏర్పాట్లు తదితరాలను వివరించారు. క్యూలైన్లలో భక్తులకు తాగునీటితో పాటు పాలు, మజ్జిగ, బిస్కట్ ప్యాకెట్లు అందిస్తామని తెలిపారు.

## విద్యార్థినులకు గ్రామీణ కృషి అనుభవంపై అవగాహన

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ను శనివారం విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డా. శివనారాయణ, సహా పరిశోధనా సంచాలకులు డా. దుర్గా ప్రసాద్ సందర్శించారు. ఘంటసాలలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులకు



గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమం యొక్క ప్రణాళిక విధానాలను, ఆచరించాల్సిన మెళకువలను వివరించారు. కేవికే లో ప్రస్తుతం సేంద్రీయ వ్యవసాయ విధానంలో వరి సాగుచేస్తున్న పొలాన్ని సందర్శించారు. ఈ పొలం జాతీయ సేంద్రీయ ఉత్పత్తి గా నమోదు చేయబడిందని సుధా రాణి విచ్చేసిన అధికారులకు తెలిపారు. వినూత్నంగా కేవికేలో సేంద్రీయ విధానాన్ని మొదలు పెట్టినందుకు సమన్వయ కర్త సుధారాణిని సిబ్బందిని అభినందించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థినులకు, గృహ విజ్ఞాన కళాశాల విద్యార్థినులకు తగు సూచనలు సలహాలను అందించారు. కేవికే లోనీ ప్రదర్శనా యూనిట్లను మెరుగు పరిచి రైతులకు మరింత చేరువలో సేవలను అందించాలని సూచించారు. 3 వ శనివారం పురస్కరించుకుని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కేవికే ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మనం ఆరోగ్యంగా ఉండాలంటే మన చుట్టుపక్కల ఉన్న పర్యావరణం బాగుండాలి

(మొదటిపేజీ తరువాయి)



తీసుకువెళ్లేవారమన్నారు. రాను రాను ఆ అలవాటు తప్పిపోయి యూస్ అండ్ త్రో సంస్కృతికి అలవాటు పడిపోయారన్నారు. దుకాణం వాళ్లు ఇచ్చే ప్లాస్టిక్ సంచులను తీసుకొని రావడం పడేయడంతో చెత్త పేరుకుపోయి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నామన్నారు. దీంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ సంచులను మురికి కాలువలో వేయడంతో అందులో నీరు ప్రవహించక నీరు అక్కడే ఉండి దోమలు వృద్ధి చెందేందుకు దోహదపడుతున్నా యన్నారు. దీంతో ఆ దోమల వలన మలేరియా వంటి రకరకాల జబ్బులు వస్తున్నాయన్నారు. ఇటీవల కేరళ రాష్ట్రంలో మెదడు తినే కొత్తరకం అమీబా వలన 19 మంది చనిపోయారన్నారు. అదే నిల్వ ఉన్న నీటిలోనీ మైక్రో ఆర్గానిజమ్స్ నుండి వస్తుందన్నారు. అందుకే మన ప్రవర్తన నడవడికలో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు ఈనెల 17వ తేదీ నుండి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. మంగినపూడి తీర ప్రాంతం పరిశుభ్రంగా ఉంచాల్సిన కనీస బాధ్యత ముఖ్యంగా ఇక్కడకు వచ్చే పర్యాటకులపై ఉందన్నారు. బీచ్ కు వచ్చే వారు ఆనందంతో ఉత్సాహంగా, ఆహ్లాదంగా గడపాలని బీచుకు వస్తుంటారని, వెళ్లేటప్పుడు ఆహారం తినేసి చెత్తాచెదారాలను బీచ్ లో ఎక్కడబడితే అక్కడ వదిలేసి వెళుతున్నారన్నారు. ఆ విధంగా చేయడం వలన ఆ తదుపరి వచ్చే పర్యాటకులకు ఎంతో అసౌకర్యం కలుగుతుందన్నారు. అంతే కాకుండా పర్యావరణ దెబ్బతింటుందన్నారు. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ ను వాడకం తగ్గించాలని ప్రతి ఒక్కరూ నిర్ణయం తీసుకోవాలన్నారు. దీంతో చాలా మార్పు వస్తుందన్నారు. బీచ్ ను సుందరంగా ఉంచాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. కలెక్టరేట్లో కొత్తగా వచ్చినప్పుడు ప్లాస్టిక్ ను ఎక్కువగా వాడే వారని, ఆ తర్వాత ప్లాస్టిక్ నీటి సీసాలను వాడకం రద్దు చేశామని, స్టీలు నీటి సీసాలను కొనుగోలు చేసి అందరికీ పంపిణీ చేశామని, చిన్న చిన్న ఆలోచనలతో మార్పు మనతోనే మొదలు కావాలన్నారు. ఇకపై మనం బయటకు వస్తే తప్పనిసరిగా సంచిని తీసుకునే అలవాటును పునరుద్ధరించాలన్నారు. మంచి పర్యావరణాన్ని భావితరాలకు అందజేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అందరితో కలిసి బీచ్ లో ఉన్న చెత్తాచెదారాలను ఏరివేత కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం జిల్లా కలెక్టర్ అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పై పర్యావరణ పరిరక్షణ అందరూ పాటించాలని సంతకం చేశారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ కూడా ఫ్లెక్సీపై సంతకం చేశారు. తదుపరి జిల్లా కలెక్టర్ అధికారులు విద్యార్థులు సిబ్బంది అందరి చేత పర్యావరణ పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సముద్ర తీరం సమీపంలో చెత్త ఎక్కువ ఉండడం గమనించి వివిధ రకాల తినుబండారాలు విక్రయించే దుకాణాలు బీచ్ తీరం దగ్గరికి వచ్చాయని, దీంతో చెత్తాచెదారం ఎక్కువగా తీరం సమీపంలో పర్యాటకులు తిని పారేయడం జరుగుతున్నట్లు కనిపిస్తోందన్నారు. వెంటనే దుకాణాలను సముద్ర తీరానికి దూరంగా ఏర్పాటు చేయించాలని జిల్లా కలెక్టర్ తహసిల్దారు నాగభూషణం, ఎంపీడీవో వెంకటేషులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట న్యూఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర పర్యావరణ శాఖ సెక్షన్ అధికారి అశోక్ కుమార్, కాలుష్య నియంత్ర మండలి ఈ ఈ శ్రీనివాస్, జిల్లా పర్యాటక అధికారి రామ లక్ష్మణ, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ గోపాలరావు, మెరైన్ పోలీసు స్టేషన్ ఎస్ఐ సుభాష్ చంద్రబోస్, పలువురు నగరపాలక సంస్థ సిబ్బంది, విద్యార్థులు, ఆక్వా ఉద్యోగులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

## రూల్ మైండ్‌తో విధులు నిర్వహిస్తున్న ఎస్పీ

అందరి విషయంలో ఒకేలా చట్టాన్ని అమలు అయ్యేలా చూడాలని అన్నారు. రాష్ట్ర చరిత్ర లో ఎక్కడా లేని విధంగా 400 మందిపై కేసు నమోదు చేయడం. ఆ కేసులో 10 సంవత్సరాల శిక్షకు సంబంధించిన సెక్షన్ కూడా వేసి బెయిల్ రాకుండా మీరు చేసే ప్రయత్నం ఎక్కడా చూడలేదని విమర్శించారు. లోపలికి పంపితే గర్వంగా వెళ్తామని తామేమీ హత్యలు చేసి వెళ్లడంలేదన్నారు. ప్రజల పక్షాన్న నిలిచి పోరాడుతూ, ఆ క్రమంలో వెళ్లడంతో తప్పు లేదని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. అయినా 365 రోజుకు ఎక్కడా లేని విధంగా ఆర్టికల్ 30 పెట్టడం చూస్తుంటే దారుణంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. 'మీపై డీజీపీ, హోమ్ మినిస్టర్ ఒత్తిడి చేసి ఉండొచ్చు, ప్రతిపక్షాల నోరు ఎత్తనివ్వకుండా చేయడం కూటమి ప్రభుత్వానికి అలవాటు. మచిలీపట్నంలోని జనసేన, టీడీపీలోని కొందరు గుండాలు, రౌడీలు చట్టాన్ని అతిక్రమిస్తున్నారు. వారిపై కూడా ఇలాగే చర్యలు తీసుకోండి. పాత ఎస్పీలా కాకుండా కూటమి ప్రభుత్వానికి ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఆయా పోలీస్ అధికారులను సైతం గుర్తించండి' అంటూ మాజీ మంత్రి పేర్నినాని పేర్కొన్నారు.

## విజయవాడను ఎల్లప్పుడూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో.. ముందంజలో ఉంచాలి



నగరపాలక సంస్థ నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ ఆఫీసర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, సిసిఎల్ఏ జి. జయలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులైన నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని, సర్ సురేక్షన్ 2024లో విజయవాడకు గార్బేజ్ ఫ్రీ సిటీ గా విజయవాడకు సెవెన్ స్టార్ రేటింగ్ వచ్చినందున మనం దానిని జాగ్రత్తగా నిలబెట్టుకోవాలని విజయవాడ ను ఎల్లప్పుడూ స్వచ్ఛ విజయవాడ గా స్వచ్ఛ సర్వేక్షన్ లో ముందంజలో ఉంచాలని అన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ ఆఫీసర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, సిసిఎల్ఏ జి. జయలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం జయప్రదం చేయటంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని, వారి సహకారం ఎల్లప్పుడూ ఉంటే విజయవాడ కచ్చితంగా అత్యుత్తమ పురస్కారాలను సాధిస్తుందని జయలక్ష్మి అన్నారు ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు జనవరి నుండి ప్రతి మూడో శనివారం స్వచ్ఛందర స్వర్ణాంధ్ర నిర్విరామంగా ఘనంగా నిర్వహిస్తున్నామని. గత నెల వర్షాకాలం అయినందున మాన్సూన్ హైజిన్ అని అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారని, ఈనెల హరితాంధ్ర ప్రదేశం అయినందున ఇంటి పైనే కూరగాయలను పండించుకోవడం, ఇంటి వద్దనే వ్యర్థాలతో ఎరువును తయారు చేసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన, జోనల్ కార్యాలయంలో కూడా టెర్రస్ గార్డెన్ మొదలుపెట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 52వ డివిజన్ కార్పొరేటర్ షాహినా సుల్తానా మాట్లాడుతూ ఆడవాళ్లు తలుచుకుంటే ఏమైనా చేయగలరని టెర్రస్ గార్డెనింగ్ చేయడం వల్ల సేంద్రియ కూరగాయలు ని తింటూ ఆరోగ్యంగా ఉంటూ అందరినీ ఆరోగ్యంగా ఉంచొచ్చని, ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని విజయవాడ నగరపాలక సంస్థ చేస్తూ ప్రజలని ప్రోత్సహించాలని అన్నారు. వన్ ఎర్త్ వన్ లైఫ్ ఎన్జీవో ఫౌండర్ ఏలూరి లీలా కుమారి మాట్లాడుతూ రకరకాల కూరగాయలను, ఆకుకూరలను, పళ్ళను, పూల మొక్కలను, టెర్రస్ గార్డెన్ ద్వారా పండించడమే కాకుండా వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కలిపేస్తున్నారని, ప్రతి ఒక్కరికి ఉచితంగా కూరగాయల గింజలు పంపిణీ చేసి వారిని టెర్రస్ గార్డెన్ కొరకు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా హరితాంధ్రప్రదేశ్ ను నిర్మించేందుకు ఎంకే అజిత్ సింగ్ నగర్ ఎంకే బేక్ స్కూల్, మాకినేని బసవ పున్నయ్య ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో విద్యార్థులతో 300 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ డా. డి చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ కే ప్రభుదాస్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, ఎంకే బేగ్ స్కూల్ హెడ్మాస్టర్ ఎం హుస్సేన్, సిటీ టెర్రస్ గార్డెన్ సభ్యులు సురేష్, ఎంకే బేగ్ విద్యార్థినీ విద్యార్థులు, వీఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# 49వ రోజు చేరుకున్న మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు



**నాగాయలంక సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలోని షిరిడి సాయిబాబా దేవస్థాన సమీపంలో మర్రిపాలెం గ్రామానికి వెళ్ళు కాలిబాట వంతెన వద్ద గల మండలి. వెంకట కృష్ణారావు విగ్రహానికి, నాగాయలంక జిల్లా పరిషత్ హై స్కూల్ జూనియర్ అసిస్టెంట్, కృష్ణారావు, శిష్యులైన, దివి లీలా కృష్ణ,పుష్పమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించినారు. గురువు మండల వెంకటకృష్ణా రావు ఆదర్శనీయుడని అభిప్రాయ భేదాలు లేని వారని ప్రతి ఒక్కరిని వారి యొక్క కుటుంబ సభ్యులతో సమానంగా చూసే వారని, ప్రజలకు ఏ బాధ వచ్చినా, ఎటువంటి కష్టం వచ్చినా, ముందుండి నడిచే వారని, సాధ్యమైనంత మేరకు ఇరువురు పెద్దలతో, మాట్లాడి వారి బాధలు సామరస్య పూర్వకంగా తొలగించే వారని, ఆ మహానుభావుడు చేసిన సేవలు, కార్యక్రమాలు చెప్పుకుంటూ పోతే ఎంత సమయం అయినా తరగదు అని తెలియజేయుచు, సాధ్యమైనంత మేరకు ప్రతి ఒక్కరూ కృష్ణారావు ఆదర్శాలకు అనుగుణంగా చిన్న పెద్ద తేడా లేకుండా దాన గుణము తో, సహనము తో,ఓర్పు తో,సేవా కార్యక్రమాలు చేస్తారని ప్రసంగించినారు.

ఈ రోజు జరిగిన కార్యక్రమానికి, మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ సభ్యులు,డీసీ చైర్మన్ బండ్రెడ్డి.నాగ మల్లికార్జునరావు, ముమ్మా రెడ్డి. సురేష్, ఉమ్మడిఆంధ్ర జ్యోన్ సెంట్రల్ కమిటీ సభ్యులు,బండ్రెడ్డి మల్లికార్జున్, గుడివాక. శివరావు టీ.కొత్తపాలెం మాజీ సర్పంచ్ మెండు లక్ష్మణరావు,రిటైర్ ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి, తలశిల. రామకృష్ణ (చౌదరి మాస్టర్) బోగాది.శివ విష్ణువర్ధన్,దివి మార్కెటింగ్ యార్డ్ సభ్యులు, ఉప్పల.ప్రసాద్, తాడేపల్లి వెంకట, పాపారావు, నంగేగడ్డ, వాస్తవ్యులు, నాగార్జున,ముక్కోల్లు. శివరావు,తలసిల శివరామకృష్ణ తలసల శివశంకర్ తలసిల నాని భోగాది.సతీష్ భోగాది బుజ్జి రే మాల బాబు రావు మాదివాడ అర్జునరావు తానంకి చంటి,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు, గుడివాక.శివాజీ,సీనియర్ బిజెపి నాయకులు, చన్నగిరి.లతా మోహన్,కూటమి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసి అనంతరం మిఠాయిలు పంచి తిరి మండలి వెంకటకృష్ణారావుకి శ్రద్ధాంజలి తెలియజేసి ప్రతి ఒక్కరు రేపు 50 వ, రోజు కార్యక్రమంలో భాగంగా మన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ విచ్చేసి ప్రారంభిస్తారని, ఈ సందర్భంగా, అభిమానులు కూటమి నాయకులు పాల్గొని, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన కళ్యాణ మండపంలో, జరుగు,బీపీ, షుగర్, నరాల బలహీనత,శ్వాస కోస వ్యాధులు, మొదలగు వ్యాధులకు ఉచితముగా పేరు ఎన్నిక, గల డాక్టర్ల,సలహా మేర, ఉచిత పరీక్షలు, ఉచిత మందులు పొంది, అనంతరం మండలి వెంకట కృష్ణా రావు కమిటీ ఆధ్వర్యంలో జరుగు, అన్నదాననికి,విచ్చేసి కార్యక్రమాన్ని,జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నారు.

### ఫ్లిప్‌కార్ట్ వార్షిక షాపింగ్ ఫెస్టివల్ ది బిగ్ బిలియన్ డేస్‌లో

# ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక ధర, అమ్మకాలు

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, తమ వార్షిక షాపింగ్ ఫెస్టివల్, ది బిగ్ బిలియన్ డేస్ కోసం సిద్ధమవుతున్న వేళ, పెట్రోల్, ఎలక్ట్రిక్ వాహనాలలో విస్తృత ఎంపిక అవకాశాలను అందించటం ద్వారా భారతదేశం ద్విచక్ర వాహనాల కోసం షాపింగ్ చేసే విధానాన్ని మార్చుడానికి సిద్ధంగా ఉందని ఫ్లిప్‌కార్ట్ ఎలక్ట్రానిక్స్ విభాగ ప్రతినిధి సుజిత్ అగాషే తెలిపారు. పండుగ సీజన్ ప్రారంభం కావడంతో, వైవిధ్యం, స్థోమత, నమ్మకం, 24 గంటలూ కస్టమర్ మద్దతు కలయికను అందించడం ద్వారా ద్విచక్ర వాహనాలకు ఇష్టమైన గమ్యస్థానంగా తన స్థానాన్ని ఫ్లిప్‌కార్ట్ బలోపేతం చేస్తోందన్నారు. ఈ ప్లాట్‌ఫామ్‌లో కమ్యూటర్లు, పనితీరు, ప్రీమియం బైక్‌ల నుండి అత్యధికంగా అమ్ముడవుతున్న స్కూటర్లు, ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల విస్తృత పోర్ట్‌ఫోలియో వుంది. వీటిలో హీరో, టీవీఎస్, బజాజ్, సుజుకి, టీవీఎస్ ఐక్యూబ్, చేతక్, ఏథర్, వీడా, ఓలా, ఆంపియర్ వంటి అనేక ప్రముఖ బ్రాండ్‌లు ఉన్నాయన్నారు. బిగ్ బిలియన్ డేస్ 2025లో జావా యెజ్డి, కెటిఎమ్, ట్రయంఫ్‌లతో పాటు విభిన్న ప్రీమియం మోటర్‌సైకిల్ ఎంపిక అవకాశాలను అందించడంతో పాటుగా రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్‌సైకిల్స్ విడుదలలు కూడా జరుగనున్నాయని చెప్పారు. సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న జీఎస్టీ రేటు సవరణ లో భాగంగా 350 సీ సీ కంటే తక్కువ ఉన్న ద్విచక్ర వాహనాలపై పన్నును 28 శాతం నుండి 18 శాతం కి తగ్గించడంతో, కస్టమర్‌లు ఇప్పుడు తమ కొనుగోళ్లపై విలువను పెంచుకునే అవకాశం ఉందన్నారు. సరైన సమయంలో చేసిన ఈ విధాన మార్పు ఫ్లిప్‌కార్ట్ యొక్క పండుగ డీల్స్, ఫైనాన్సింగ్ ఎంపికలతో సమలేఖనం చేయబడిందని తెలిపారు. ఎక్కువ మంది కస్టమర్‌లు కొనుగోళ్ల కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల వైపు మొగ్గు చూపుతున్నందున, ఫ్లిప్‌కార్ట్ ఈ మార్పును డిజిటల్‌గా ప్రారంభించబడిన, పారదర్శకతతో యాక్సెసిబిలిటీ, సౌలభ్యానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సమగ్రమైన ఆన్ రోడ్ ధర నిర్ణయం, డిజిటల్ బీమా, ఫైనాన్సింగ్ ఎంపికలతో, ఫ్లిప్‌కార్ట్ కస్టమర్లు తగిన సమాచారంతో కూడిన కొనుగోలు నిర్ణయం తీసుకునేలా అధికారం కల్పిస్తోందని చెప్పారు.

# ఒప్పో ఇండియా అదృష్టవంతులైన

## వినియోగదారులకు పది లక్షల మెగా బహుమతి

**విజయవాడ, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** పండుగ సంబరాలను స్వాగతిస్తూ ఒప్పో ఇండియా భారతదేశంలోని వినియోగదారుల కోసం తన అతిపెద్ద పండుగ అమ్మకాన్ని తిరిగి ప్రకటించింది: 'చెల్లించు 0, చింతించు 0, పొందండి రూ.10 లక్షలు'. 19 సెప్టెంబర్ నుండి 31 అక్టోబర్ వరకు, వినియోగదారులు ఒప్పో పరికరాలపై ఆకర్షణీయమైన ఆఫర్‌లను అన్వేషించవచ్చు, పొందవచ్చు. ఇందులో తాజా ప్రారంభాలు – ఎఫ్31 సిరీస్, రెనో 14 సిరీస్ – విక్రయ దుకాణాలు, ఒప్పో ఈ స్టోర్, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌లలో అందుబాటులో ఉన్నాయి. ఒప్పో పండుగ విక్రయ కొనుగోలుదారులకు సున్నా ముందస్తు చెల్లింపు, వడ్డీ రహిత ఈఎంఐలు, తక్షణ నగదు తిరిగి ఇవ్వడం, ఆకర్షణీయమైన మార్పిడి స్కీమ్‌లు, తాజా ఒప్పో పరికరాలతో పాటు ?10 లక్షలు లేదా ?1 లక్ష నగదు బహుమతులను గెలుచుకునే అవకాశం వంటి అనేక ప్రత్యేక ప్రయోజనాలను అందిస్తుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గోల్డీ పట్నాయక్, హెడ్, పీఆర్, కమ్యూనికేషన్స్ ఒప్పో ఇండియా మాట్లాడుతూ పండుగకాలం ప్రారంభంతో ఒప్పో వద్ద భారతదేశంలోని మా విలువైన వినియోగదారులకు దీనిని నిజంగా ప్రత్యేకమైన, సంబరంగా మార్చుడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మా వినియోగదారులు మా పనిలో ప్రత్యేక స్థానంలో ఉన్నారన్నారు. గొప్ప పండుగ బహుమానం అనేది వాణిజ్య చిహ్నంపై వారి నిరంతర విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞత. పండుగ కొనుగోలు అంటే అదనపు విలువ,, దానికి తగినట్లుగా మేము మా ఆఫర్‌లను రూపొందించాము, ఆకర్షణీయ కానుకలు, తగ్గింపులు,, ఉత్తేజకరమైన బహుమానాలతో. మా పరికరాలు అసమానమైన మన్నిక, అధునాతన ఏఐ కెమెరా సామర్థ్యాలు,, విభిన్న ధరల శ్రేణిలో అధిక-పనితీరు స్పెసిఫికేషన్‌లను అందిస్తాయి, విభిన్న వినియోగదారుల అవసరాలకు సరిపోతాయి. నా ఒప్పో ప్రత్యేక దీపావళి రాఫెల్ అధిక-విలువ బహుమానాల ద్వారా మరింత ఆనందాన్ని తీసుకురావడానికి రూపొందించబడింది. మా ప్రయత్నాలు వినియోగదారులు ప్రతి పండుగ క్షణాన్ని సంతోషంతో స్వాధీనం చేయడానికి, షేర్ పంచుకోవడానికి,, సంబరం చేయడానికి సహాయపడతాయని మేము ఆశిస్తున్నాము.

## శివాలయంలో అన్న సమారాధన



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రాచీన శివాలయంగా పేరొందిన శ్రీరాజరాజేశ్వరి సహిత రాజశేఖర్ స్వామి వారి దేవస్థానంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. శనివారం మాస శివరాత్రిని పురస్కరించుకొని అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో 3వేల మందికి అన్న ప్రసాదం వితరణ చేశారు. మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి విశేష పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించిన అర్చకులు స్వామివారిని విశేషముగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు పవన్ కుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి వేదమంత్రోత్సవాల నడుమ పూజలు నిర్వహించి అష్టోత్తర శతనామావళి గోత్రనామ పూజలు నిర్వహించారు. లలిత సహస్రనామ పారాయణం లింగాష్టక పారాయణం సామూహికంగా నిర్వహించారు రానున్న దసరా నవరాత్రుల మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు) ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి దేవి ఆలయం గ్రామదేవత శ్రీలంకమ్మ అమ్మవారి ఆలయాలకు ఏర్పాట్లు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. మాస శివరాత్రి సందర్భంగా రాజశేఖర్ స్వామి వారికి అర్ధరాత్రి నుండి అభిషేకాలు నుంచి స్వామివారిని అన్నాభిషేకంలో అలంకరించగా భక్తులును విశేషంగా ఆకట్టుకుంది.



## సామ్సంగ్ గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లపై పండుగ ప్రత్యేక ఆఫర్లు



**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్సంగ్, ఎంపిక చేసిన గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లపై మును పెన్నడూ చూడని ధరలను ప్రకటించింది. ఈ ప్రత్యేక ధరలతో, కస్టమర్‌లు గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లను వాటి లాంచ్ నుండి అత్యంత ఆకర్షణీయమైన ధరలకు సొంతంచేసుకోవచ్చు. గెలాక్సీ ఎఫ్36 5జీ కేవలం రూ. 13999లకే అందుబాటులో ఉంటుంది. అదేవిధంగా, గెలాక్సీ ఎఫ్06 5జీ రూ. 7499 నుండి ప్రారంభమవుతుంది. గెలాక్సీ ఎస్24 అల్ట్రా, గెలాక్సీ ఎస్24, గెలాక్సీ ఎస్24 ఎఫ్ఈ, గెలాక్సీ ఎ35 5జీ, గెలాక్సీ ఎం36 5జీ, గెలాక్సీ ఎం16 5జీ, గెలాక్సీ ఎఫ్36 5జీపై ఆఫర్‌లు ఈనెల 22 నుండి ప్రత్యక్ష ప్రసారం చేయబడతాయి.

## అలినఖిపాలెంలో పౌష్టికాహార మహోత్సవాలు



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అలినఖిపాలెంలో పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా శనివారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక అంగన్‌వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సలీమున్నీసా పాల్గొని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పలు సూచనలు, సలహాలను అందించారు. మహిళలు గర్భిణీ సమయంలో తీసుకోవలసిన పోషకాహారం గూర్చి వారికి వివరించారు. అలాగే బాలింత మహిళలు, తాము తీసుకునే ఆహారంతో పాటు బిడ్డలకు అందించాల్సిన పోషక విలువలు కలిగిన ఆహారం వివరాలను గూర్చి విశదీకరించారు. చిన్నపిల్లలకు తల్లిదండ్రులు అందించిన పౌష్టికాహారమే భవిష్యత్తులో వారిలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్న విషయాన్ని మర్చిపోరాదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## మంగళాపురం పిఎసిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు బహుమతుల ప్రధానం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ సహకార సంవత్సరం –2025ను పురస్కరించుకొని, వికసిత భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర అనే అంశంపై ఆంధ్రప్రదేశ రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ, సహకార శాఖ, కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో మంగళాపురం జడ్పీహెచ్ఎస్ విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలలో ఉత్తీర్ణులైన విజేతలకు వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద బహుమతులు ప్రధానం చేశారు. పిఎసిఎస్ చైర్ పర్సన్ పరుచూరి వెంకటేశ్వర రావు, అవనిగడ్డ సబ్ డివిజనల్ కో–ఆపరేటివ్ అధికారి డి. నాగమల్లేశ్వర రావు చేతుల మీదుగా వ్యాసరచన పోటీలో విజేతలైన విద్యార్థులు పి ధాత్రిశ్రీ (ప్రథను), ఎమ్. గీతిక (ద్వితీయ), పి నందిని (తృతీయ) లకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ జోనల్ విద్యాధికారి కె. భోజరంగరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరం – 2025 యొక్క ప్రాధాన్యతను వివరించారు. సహకార సంఘాల కంప్యూటరైజేషన్ ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ పర్సన్స్ గోరిపర్తి వెంకటేశ్వరరావు, నిడమానూరి జగన్మోహన రావు, సంఘ సిఇవో. చంద్ర రవికుమార్, సంఘ సబ్బంది పొల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి జీవితంలో అపార్ ఐడి ప్రాముఖ్యం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు సెక్టారులోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సెప్టెంబరు 11 నుండి అక్టోబరు 16 వరకు రాష్ట్రీయ పోషణ మాసోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సూపర్వైజర్ నసీరున్నీసా తెలిపారు. అందులో భాగంగా శనివారం 3–6 సం?ల పిల్లలకు ఆపార్ ఐడి నమోదు తీయడం గురించి, అపార్ ఐడి 12 అంకెల గుర్తింపు సంఖ్య ప్రీస్కూల్ నుండి డిగ్రీలు, ఇతర విజయాలను డిజిటల్ గా నిల్వచేయడానికి వీలు కల్పిస్తుందని, ఇది విద్యార్థి యొక్క మొత్తం విద్యా జీవితంలో ఉపయోగపడే జీవితకాల ఐడి అని సూపర్వైజర్ నసీరున్నీసా గుడ్లవల్లేరు అంగన్వాడీ కేంద్రములో తల్లులకు అవగాహన కల్పించారు ఇందుం ఏఎన్ఎమ్, ఆశావర్కర్, అంగన్వాడీ కార్యకర్త పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం క్యాంపు కార్యాలయంలో 37 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.27.05 లక్షల చెక్కులను మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా అందించారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 311 మంది లబ్ధి దారులకు రూ.4.05 కోట్లు ఆర్థిక సహాయం అందించడం ఆనందంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుంచె నాని, బాబా ప్రసాద్, లోగిశెట్టి స్వామి, లంకె శేషగిరి, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిషప్ గాడెల్లి పరిశుద్ధ బాబు రెండవ వర్ధంతి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నిత్య కృషీవలుడు నిరంతర శ్రామికుడు పేదల పాలిట పెన్నిధి కీ శే బిషప్ గాడెల్లి పరిశుద్ధ బాబు రెండవ వర్ధంతి. ఆయన వర్ధంతి సందర్భంగా కొత్త పూడి పరిశుద్ధ బాబు ఘాట్ వద్ద కుమారుడు గాడెల్లి డేవిడ్ శామ్యూల్, గాడెల్లి విజయ శ్రీ, బాబు మైఖేల్, కెంపు రత్నం, దైవజనునికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి గాడెల్లి డేవిడ్ శామ్యూల్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. బిషప్.పరిశుద్ధ బాబుకి బంధువులు సేవకులు ఆయనకు నివాళులర్పించారు. సేవకులు మాట్లాడుతూ పరిశుద్ధ బాబు ఎంతోమంది పిల్లలను పోషిస్తూ, దేవాలయాలు, విద్యాసంస్థలు, అనాధ ఆశ్రమాలు, ఆయన చేతుల మీదుగా ఎన్నో స్థాపించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు

## లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వ్యాస రచన పోటీలు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మూడవ శనివారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ స్థాయి విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలో కళాశాలకు చెందిన నిఖిత,రమ్య,శిరీష మొదటి మూడు స్థానాలు సాధించారాని ప్రిన్సిపాల్ పి.లక్ష్మి తెలిపారు. జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు ఇ ఈ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టూరిజం అధికారి జి.రామ లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రకృతిని కాపాడుకోవాలి అని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం నేటి విద్యార్థులు ప్రజలలో చైతన్యం తీసుకోని రావాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాధ్ బాబు,అధ్యాపకులు విజయశ్రీ, జిల్లా ట్రైబుల్ వెల్ఫేర్ సూపరండెంట్ శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరేశ్వరునికి రూ.1.15లక్షల ఆదాయం



**గుడ్లవల్లేరు సెప్టెంబరు 20 మేజర్ న్యూస్:** మండలంలోని అంగలూరులో వేంచేసిన శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీని శనివారం లెక్కించారు. ఈ లెక్కింపుతో స్వామివారికి రూ.1,15,508ఆదాయం వచ్చిందని ఆలయ ఇన్‌చార్జి ఈఓ, మోటూరు శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థాన ఈఓ జి.నాగ మౌనిక తెలిపారు. ఆలయ ఎక్స్ చైర్మన్ త్రిపురనేని సురేష్, ఆలయ అర్చకులు పాలపర్తి నరసింహారావు, సిహెచ్.సత్య నారాయణ, గ్రామస్తుల సమక్షంలో లెక్కింపు చేపట్టారు.

# సన్ స్టార్ స్కూల్లో ఘనంగా దసరా వేడుకలు నిర్వహణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక సన్ స్టార్ స్కూల్లో శనివారం దసరా వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.చెడుపై మంచి సాధించిన విజయంగా విజయ దశమిని సూచిస్తారు.దసరా హిందువుల ముఖ్య పండుగ అని సన్ స్టార్ అక్కడమిక్ మెంటర్ శ్రీరామ్ అన్నారు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు 10వ రోజు విజయదశమితో కలిపి దసరాగా జరుపుకుంటారన్నారు. ఈ పండుగను శరన్నవ రాత్రి అని అంటారన్నారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఆ పేరు వచ్చింది. అలాగే రామాయణంలో రావణుడిపై రాముడి విజయాన్ని, మహిషాసురునిపై దుర్గామాత విజయాన్ని స్మరించుకుంటారని సన్ స్టార్ స్కూల్ ఫౌండర్ & మెంటర్ శ్రీరామ్ విద్యార్థులకు వివరించారు. నవరాత్రులలో జగన్మాత దుర్గాదేవిని ఒక్కో రోజు ఒక్కో రూపం ధరించినట్లుగా స్టార్ పాఠశాల చిన్నారులు దేవిమాతా రూపాల్ని ధరించి “అందర్నీ ఆకట్టుకున్నారు. శనివారం 200 ప్రశ్నలు జవాబులతో కూడిన ప్రశ్నోత్తర రామాయణంను నేటి తరం విద్యార్థుల కోసం స్టార్ మెంటర్ శ్రీరామ్, సీనియర్ అధ్యాపకులు మారుతీరావు, అయ్యప్పస్వామి చేతుల మీదుగా ఈ బుక్ లెట్ ను ఆవిష్కరించారు.స్టార్ అకడమిక్ మెంటర్ శ్రీరామ్, డైరెక్టర్ అయ్యప్ప స్వామి, స్టార్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం. ఎల్. ఆదిత్య, సన్ స్టార్ స్కూలు ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## పచ్చని మొక్కలే మన భవితకు ఆధారం

**జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కృష్ణా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు స్వయంగా మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణ, హరితహారం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ పచ్చని వాతావరణం కారణంగా కలిగే ప్రయోజనాలు, భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన పర్యావరణాన్ని అందించడం కోసం ప్రతి ఒక్కరూ చెట్లు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అత్యంత ముఖ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి.నాయుడు అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ సత్యనారాయణ, గన్నవరం డిఎస్పి శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## తీర ప్రాంతాల అభివృద్ధి ప్రదాత మండలి

**మాజీ డీసీ వైస్ చైర్మన్ కాగిత రామారావు**



**కోడూరు మేజర్ న్యూస్ :** తీరప్రాంతాలను అభివృద్ధి చేసిన ఘనత కీర్తిశేషులు మండలి వెంకటకృష్ణారావుకే దక్కుతుందని డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు అన్నారు. దివిసీమ గాంధీ మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు మండలి వెంకటకృష్ణారావు శత జయంతోత్సవాల కార్యక్రమంలో భాగంగా కోడూరు ప్రధాన సెంటర్లో గల కృష్ణారావు విగ్రహానికి జనసేన పార్టీ నాయకులు కాగిత రామారావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సందర్భంగా కాగిత రామారావు మాట్లాడుతూ 1977 దివిసీమ ఉప్పెనలో సర్వస్వం కోల్పోయిన తీర ప్రాంత గ్రామాలను ప్రపంచ నలుమూల నుండి అనేక స్వచ్ఛంద సంస్థలను తీసుకువచ్చి అభివృద్ధి చేశారని కొనియాడారు. అనంతరం కోడూరు సెంటర్ గల ప్రజలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, బడేవారిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు మరే గంగయ్య,పార్టీ మండల ఉపాధ్యక్షులు తోట సోమశేఖర రావు, ముద్దినేని చంద్రరావు అప్పికట్ల వినోద్, సనక జగన్, మల్లా వెంకటేశ్వరరావు, బచ్చు పూర్ణచంద్రరావు, చిట్టిప్రోలు శ్రీనివాసరావు, బండే రఘుపతి, ఉల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రజల బాధ్యత




**చల్లపల్లి మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత ప్రజల బాధ్యత అని ఎంపీపీ కోట విజయ రాధిక అన్నారు. శనివారం చల్లపల్లిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. హైస్కూల్ వద్ద నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకూ అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కలిగించే నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, వైస్ ఎంపీపీలు మోర్ల రాంబాబు, పిట్టి వెంకటేశ్వరమ్మ, స్వచ్ఛ ఏపీ మిషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, నాటక అకాడమీ డైరెక్టర్ పైడిపాముల స్వప్న, ఇంచార్జి ఎంపీడీఓ అతావుల్లా, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్ర రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొన్నారు.

## జుర్ఘువరంలో స్వస్త్ నారి - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహణ



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జుర్ఘువరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వస్త్ నారి – సశక్త్ పరివార్ అభియాన్’ కార్యక్రమం నిర్వహించారు. నిమ్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చరణ్ తేజ, ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొని ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి, పావలా వడ్డీ రుణాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వాతంత్రం అందించారని తెలిపారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆరోగ్య, కుటుంబ మంత్రిత్వ సంక్షేమ శాఖ నిర్వహిస్తున్నటువంటి ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అందేలా కూటమి నాయకులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ముదునూరు శివకృష్ణ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర అపూర్వమన్నారు. భారత రాజ్యాంగం మహిళలకు ఆస్తి హక్కు, రాజకీయాల్లో రిజర్వేషన్ వంటి ఎన్నో అవకాశాలు కల్పించగా, ప్రధానమంత్రి మోదీ మరో అడుగు ముందుకు వేసి మహిళలకు ఆరోగ్యం అన్నింటికంటే ప్రధానమని, మహిళలు ఆరోగ్యంగా ఉంటే దేశం పదిలంగా ఉంటుందని నమ్ముతూ ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం నిజంగా గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎస్.విజయ కుమారి, పరిసర ఐదు గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొని గ్రామ ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి, వారికి మందులు పంపిణీ చేశారు. ముందుగా వైద్య శిబిరాన్ని జన్ను శోభన్ బాబు ఇతర నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు.

# అస్తవ్యస్తంగా నాగాయలంక గ్రామపంచాయతీ పాలన







## పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు

**నాగాయలంక సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** మండలంలోని నాగాయలంక గ్రామ పరిధిలో అత్యధికంగా 22 మండలాల ప్రజలు,నివాసం ఉండుచున్నారు. నిత్యం పాడిపంటలకు రొయ్యల వ్యాపారస్తులకు కలకల లాడే ప్రదేశం దివిసీమ ప్రాంతంలోని నాగాయలంక మండలం,గతంలో నాగాయలంక మండలంలోని వ్యాపార సముదాయాలు, దేవాలయాలు ప్రసిద్ధిగాంచిన ప్రదేశాలు దేవస్థానాలు కలవు.ఈ ప్రాంతంలో భక్తి భావన గల భజన సమాచారం కోలాట సమాజాలు భక్తులు కలరు ప్రతిరోజు వారి వ్యాపార సముదాయాలలో షాపులు తెరిచి పూజలు చేసి వ్యాపారం నిర్వహించే వ్యాపారస్తులు గలరు. కానీ వ్యాపార సముదాయాలలో వ్యాపారం నిర్వహించి వ్యాపారస్తులు వారి షాపులు వద్ద ఉదయం లేచి చూసేసరికి చనిపోయిన వ్యక్తుల యొక్క నాగాయలంక మండలం గ్రామానికి సంబంధం లేని వ్యక్తులు చనిపోయినటువంటి బ్యానర్లు వాళ్ళ షాపుల ముందు దేవస్థానాలకు వెళ్లే ప్రదేశాల వద్ద స్కూల్‌కి వెళ్లే పిల్లలు పాఠశాలల వద్ద ప్లెక్సీలు ముద్రించి ఎలక్ట్రికల్ పోల్స్‌కి టెలిఫోన్ పోలీస్‌కి, మెయిన్ సెంటర్ వద్ద రౌండ్ సర్కిల్ వద్ద ప్రదర్శనగా అర్ధరాత్రి పూట,ప్రదర్శనగా పెట్టుచున్నారు గత రాత్రి పులిగడ్డ గ్రామానికి చెందిన ఒక బోర్లు వ్యాపారస్తులు విజయవాడలో అపోలో హాస్పటల్ వద్ద చికిత్స పొందుతూ మరణించుట చేత వారి స్వగ్రామంలో కన్నా నాగాయలంక గ్రామంలో అతని యొక్క ఫోటోతో సహా బోర్డులు వెంకటేశ్వరరావు మరణించినారు అని తెలియపరుస్తూ బ్యానర్లు ముద్రించి అస్తవ్యస్తంగా దసరా పండగ వేల దూర ప్రాంతాలలోఉద్యోగస్తులు, ప్రాంతలలో ఉండు పిల్లలు, వారి వారి స్వగ్రామాలకు వచ్చి దేవీ నవరాత్రి మహోత్సవాలు జరుపుకొనుటకు దసరా పండగ సందర్భంగా గవర్నమెంట్ వారు సెలవు దినంలకు వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్లాదకరముగా ఉండేదరు కానీ వారి షాపుల వద్ద వారి నివాస ప్రాంతాలలోని చనిపోయిన వ్యక్తుల యొక్క బ్యానర్లు ప్రదర్శనగా ఉంచుట చేత వారు వారు వారు పిల్లలు ఎంతో మనోవేదన చెందుతున్నారు.

వారి బాధ వర్ణనతీతం,దీనిపైన వారిని అడిగితే సరైన సమాధానం లేదు పట్టించుకునే అధికారి లేరు ఇప్పటికైనా దయవుంచి చనిపోయిన వ్యక్తులు లెక్క బ్యానర్‌లను వారి వారి ప్రదేశంలో ఉంచుకొనుటకు లేదా మార్గము చూపుటకు మాత్రమే ఉపయోగించమని సంబంధం లేని వ్యక్తులు యొక్క బ్యానర్లు ప్రదర్శనగా వ్యాపారస్తుల వద్ద వారికి గల షాపుల వద్ద, ఉంచవద్దని, ప్రాధేయ పడుతున్నారు.దీనిపైన గ్రామపంచాయతీ కార్యనిర్వహణ అధికారికి తెలియపరిస్తే వారు మాత్రం ఎటువంటి స్పందన లేదు తాత్కాలికంగా, కొన్నిటిని తొలగించి మరల వేరొక వ్యక్తులకు వాటి ప్రేమలను ఇచ్చివేయుచున్నారు. ఇది ఎంతవరకు సమంజసం కావున ప్రజల సమస్యను మానవతా దుప్రదముతోపరిష్కరించమని దేవస్థానాల వద్ద వ్యాపార సముదాయాలు వద్ద బ్యానర్లు ప్రదర్శనగా లేకుండా చేయమని దయ ఉంచి పర్మిషన్ ఇవ్వవద్దని కోరుతున్నారు.

# మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి






**పెడన, మేజర్ న్యూస్ :** రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా మన పరిసరాలను పరిశుభ్రంగా మనమే ఉంచుకుంటే అనారోగ్య సమస్యలే తలెత్తవని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మున్సిపల్ కార్యాలయంలోనూ పట్టణంలోనూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ పట్టణ ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించి పరిశుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతినెల 3వ శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మంగా చేపడుతున్నాం సీఎం చంద్రబాబు సంకల్పం మేరకు స్వచ్ఛ ఆంధ్ర వైపు అడుగులు వేస్తు నగరం పరిశుభ్రతలో ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు చెత్త రోడ్లపై పడవేయద్దని.. తడి, పొడి చెత్త వేర్వేరుగా సిబ్బందికి ఇవ్వాలన్న కోరారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు వైద్యులచే వైద్య పరీక్షలు చేయించి మందులు పంపిణీ చేశారు.

పారిశుద్ధ కార్మికులు ఎమ్మెల్యేకు తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలరావు, పరస జితేంద్ర, వాహబ్ ఖాన్ హమీదుల్లా, అజయ్, మున్సిపల్ కమిషనర్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు జనసేన నాయకులు తదితరులు ఉన్నారు.

# చెట్లనునాడుదాం పర్యావరణన్ని కాపాడుదాం..

**రెడ్డిగూడెం, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం జరుపుకొనే స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమం రాష్ట్రమంతటా అన్ని గ్రామ పంచాయతీలలో అన్ని శాఖల ద్వారా నిర్వహించారు. ఈ సెప్టెంబర్ నెల థీమ్ అయిన గ్రీన్ ఆంధ్రప్రదేశ్ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని అనే నినాదంతో శనివారం రెడ్డిగూడెం మండల కేంద్రమైన రెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో స్వర్ణాం ధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కార్యాలయాల ఆవరణలో పరిసరాలను శుభ్రం చేసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పేదల పక్ష నాయకుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. పరిశుభ్రత, పచ్చదనం సమాజానికి ఎంతో అవసరమని, ఒక చెట్టు నాటడం అంటే భవిష్యత్తు తరాల కోసం మేలు చేయడమేనని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రజల ఆరోగ్యం, పర్యావరణ రక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. సమాజం అభివృద్ధికి శుభ్రమైన వాతావరణం, పచ్చదనమే పునాది అని నాగేశ్వరరెడ్డి అన్నారు. గ్రామస్తులకు కార్యక్రమాల అవగాహన కొరకు రెడ్డిగూడెంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ



కార్యక్రమంలో సర్పంచ్ మల్లాది రాణి, ఉప సర్పంచ్ కొండపల్లి వెంకటేశ్వరరావు ( బాబు), పీఏసీఎస్ అధ్యక్షులు ఉయ్యూరు సుబ్బారెడ్డి,, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, ఎంపీడీవో రమణ, డిప్యూటీ ఎంపీడీవో పి. ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి ఎస్ రామారావు, సచివాలయ సిబ్బంది సుభాకర్, పుల్లారావు, రంగా కుమారి, ప్రేమచంద్, ఎంజిఎన్ఆర్జిఎస్ ఎఫ్ఏ కుమారి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, గ్రీన్ అంబాసిడర్లు, ఉపాధి హామీ పథకం కూలీలు,పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.



## ఘనంగా గణేష్ పుట్టినరోజు వేడుకలు

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పమిడిముక్కల మండల అధ్యక్షులు యలమంచిలి గణేష్ పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని అగినపర్రులో గణేష్ ఇంటి వద్ద పలువురు నాయకులు ఆయనతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, వాలంటీర్ల విభాగం జిల్లా అధ్యక్షుడు పోలిమెట్ల వంశీకృష్ణ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బొల్లా సాంబశివరావు, సర్పంచ్ కోటా మణిరాజ్, ఎంపీటీసీ సభ్యులు గుర్విందపల్లి వంశీ, మినుకూరి శ్రీనివాసరావు, మట్టా మహేష్, ముళ్ళపూడి నాగార్జున, బంద్రపల్లి నాగరాజు, మాతంగి ప్రవీణ్, వీర్ల నరేంద్ర తదితరులు పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రక్షణ సైన్యం గుడివాడ డివిజనల్ కమాండర్ మోషే విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రమైన పెదపారుపూడిలోని రక్షణ సైన్యం దేవాలయం వద్ద రక్షణ సైన్యం భారతదేశంలో వచ్చి 143 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మోషే మాట్లాడుతూ రక్షణ సైన్యం 150 దేశాల్లో పనిచేస్తుందని తెలిపారు. రక్షణ సైన్యం సువార్త, విద్యా, సామూహిక, వైద్య సేవలు అందిస్తుందని, ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడంతో స్వచ్ఛమైన గాలి లభించి ఆరోగ్యకర వాతావరణంలో ప్రజలు జీవించే అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి మేజర్ విజయ్ కుమార్, రూతు కుమారి, సంఘ పెద్దలు దగాని జోసఫ్, నత్త భూషణ్ కుమార్, గూడపాటి భాస్కరరావు, గృహ సమితి సభ్యులు పీకా పద్మ, గుమ్మడి ఏసు మరియమ్మ, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్చరీ జట్లకు ఎంపికైన పమిడిముక్కల హైస్కూల్ విద్యార్థులు



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** విలువిద్య పోటీలలో పమిడిముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీవిద్యార్థులు కృష్ణాజిల్లా జట్టుకు ఎంపిక కావటం గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యలమంచిలి దుర్గాభవాని పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ విలువిద్య మరుగున పడుతున్న సమయంలో తమ పాఠశాల విద్యార్థినీవిద్యార్థులు జిల్లా జట్లకు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని, సాధించిన దానితో తృప్తి పడకుండా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించాలని సూచించారు. విద్యార్థినీవిద్యార్థులను, వారి ఎంపికకు కృషి చేసిన వ్యాయామ అధ్యాపకుడు నారాయణ కృషి ఫలితమని ప్రశంసించారు. విజయవాడ వోల్గా అకాడమీలో కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎంపిక పోటీలలో అండర్ -14, అండర్- 17, అండర్ -19 కేటగిరీలలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని జిల్లా జట్లకు ఎంపిక అయ్యారని వ్యాయామ అధ్యాపకుడు నారాయణ తెలిపారు. జిల్లా జట్లకు ఎంపికైన ఈ క్రీడాకారులు అక్టోబర్ 7,8,9 తేదీలలో విశాఖపట్నం జిల్లా పాడేరులో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పాఠశాల విద్యా కమిటీ సభ్యురాలు తలశిల కృష్ణకుమారి, ప్రధానోపాధ్యాయురాలు దుర్గాభవాని, ఉపాధ్యాయ బృందం రాష్ట స్థాయి పోటీలకు ఎంపికైన ఈ క్రీడాకారులను అభినందించారు.



## రేపు ఎమ్మెల్యే రాముచే నవరాత్రుల ప్రారంభం



**గుడ్లవల్లేరు సెప్టెంబరు 20 మేజర్ న్యూస్:** శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో ఈ నెల 22వ తేదీ నుంచి అత్యంత వైభవంగా నిర్వహించే దసరా నవరాత్రులను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేతుల మీదుగా సోమవారం ప్రారంభించనున్నట్లు ఆలయ ఈఓ ఆకుల కొండలరావు, చైర్మన్ ఈడె వెంకట విష్ణు మోహన్‌రావు (మోహన్) తెలిపారు. శనివారం ఎమ్మెల్యే రాముతో పాటు డీఎస్పీ ధీరజ్ విశాల్‌ను కలిసి దుశ్శాలువాలతో సన్మానించి నవరాత్రులకు ఆహ్వానించారు. తొలుత ఎమ్మెల్యే రాముచే కలశ స్థాపన వేద పండితులు చేయించనున్నారని చెప్పారు. తొలుత అమ్మవారికి ఎమ్మెల్యే పట్టు వస్త్రాలను సమర్పించనున్నారని పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : సర్పంచ్



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాల్లో భాగంగా మండల పరిధిలోని పులిగడ్డ గ్రామపంచాయతీ పరిసరాలను శుభ్రం చేసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టాలని సూచనల మేరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి అనిత ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు చెన్ను రమేష్, సచివాలయ ఉద్యోగులు శ్రీజ, సుబ్రమణ్యం, నవ్య, రాంప్రసాద్,అంగన్వాడి టీచర్స్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్గీయ మండలి విగ్రహానికి నివాళులు అర్పించిన శ్రీ కంచి కామాక్షి విశ్వబ్రాహ్మణ సంఘం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం స్థానిక వంతెన సెంటరులోని ఎంవీ కృష్ణారావు విగ్రహానికి శ్రీ కంచి కామాక్షి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పాకలపాటి వెంకట నాంచారయ్య, ప్రధాన కార్యదర్శి వేములపల్లి రామబ్రహ్మం, ట్రెజరర్ ప్రభగిరి శంకరరావు, జిల్లా ఉప కార్యదర్శి పాకలపాటి రామచంద్రరావు, కమిటీ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీక్షేత్రం కమిటీ నిర్వాహకులు మత్తి శ్రీనివాసరావు,మండలి అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వాడవాడలా శరన్నవరాత్రి ఉత్సవాలు విధిగా నిర్వహించాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఈనెల 22వ తేదీ బుధవారం నుండి నిర్వహించనున్న శరన్నవరాత్రి ఉత్సవాలను వాడ వాడలా నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ కృష్ణాజిల్లా అధ్యక్షులు డాక్టర్ బూరగడ్డ శ్రీనాథ్ ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా మఠమందిర్ సహ ప్రముఖ్, తిరుమల తిరుపతి దేవస్థానం అవనిగడ్డ మండల ధర్మచార్యులు అన్నపరెడ్డి కృష్ణ సూచించారు శనివారం మండల పరిధిలోని పులిగడ్డ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో మీడియాతో మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుండి జరిగే దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విశ్వహిందూ పరిషత్ చల్లపల్లి ప్రఖండ అధ్యక్షులు అడపా రవి ఆధ్వర్యంలో చల్లపల్లి ప్రఖండలో దసరా నవరాత్రుల కమిటీ చాట్రగడ్డ నాంచారయ్య చిట్టూర్పు, కొడాలి నాగరాజు జోడి గూడెం, కొప్పుల కోటేశ్వరరావు దేవరకోట, కుంపటి కోటి నాగులు గోగినేని పాలెం, కుందేటి వెంకట్రామయ్య ఘంటసాల, అవనిగడ్డ శివ నాగలక్ష్మి చిట్టూర్పు, బలే వెంకటలక్ష్మి ఘంటసాల లను నియమించారు అలాగే ప్రతి ఖండ, ప్రఖండ లలో కమిటీలను నియమించి దసరా దేవి నవరాత్రులు వాడవాడలా జరిగే విధంగా చూడాలని విశ్వహిందూ పరిషత్ కమిటీ సభ్యులు కార్యకర్తలు బాధ్యతగా తీసుకొని భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని నవరాత్రులు అన్ని రోజులు ఉదయం సాయంత్రం భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి పూజలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేసి దుర్గాదేవి ఆశీస్సులు పొందాలని కృష్ణ కోరారు.

## సేవా మహోత్సవం విజయవంతం చేయాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల 50వ రోజు సందర్భంగా నాగాయలంకలో చేపట్టిన సేవా మహోత్సవం విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం స్థానిక కార్యాలయంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. శత జయంతి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాగాయలంక కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని నాగాయలంక పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా దుప్పట్లు పంపిణీ, వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం, మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, టీడీపీ మండల అధ్యక్షులు మెండు లక్ష్మణరావు (చంటి), సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్, రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ భోగాది శివ విష్ణువర్ధన్, జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర సభ్యులు బండ్రెడ్డి మల్లికార్జునరావు, జనసేన మండల నాయకులు బండ్రెడ్డి హరి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, డైరెక్టర్ ఉప్పల ప్రసాద్, మాదివాడ అర్జునరావు, ఎంపీటీసీ తాడికొండ చిన్నా, కర్రా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యవంతమైన సమాజం మహిళలతోనే సాధ్యం

### కృష్ణా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఏ. వెంకటరావు

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఆరోగ్యవంతమైన సమాజం మహిళలతోనే సాధ్యమని కృష్ణా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఏ. వెంకటరావు, యందుకుదురు సర్పంచ్ ముళ్ళపూడి పట్టాభి రామారావు, ఎంపీటీసీ సిద్దినేని కుమార్ రాజా అన్నారు. మండల పరి పరిధిలోన జీలగలాగండి గ్రామంలో స్వస్ట్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సర్పంచ్ పట్టాభి రామారావు ఎంపీటీసీ సిద్దినేని కుమార్ రాజా శనివారం ప్రారంభించారు. కృష్ణా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఏ. వెంకటరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఘంటసాలపాలెం పీహెచ్సీ డాక్టర్ నిఖితా ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యవంతంగా ఉండటానికి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మహిళలకు వైద్య పరీక్షలు, ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. చెవి, ముక్కు, గొంతు, కంటి, బీపీ, షుగర్ పరీక్షలు చేయడంతో పాటు నోటి, స్తన, గర్భాశయ క్యాన్సర్ల రోగ నిరోధక టీకాలు, గర్భిణీ స్త్రీల కోసం యాంటి నేటల్ చెకప్, రక్తహీనత పరీక్ష, క్షయ వ్యాధి పరీక్ష, సికిల్ సెల్ ఎనిమియా పరీక్షలుచేసి టెలి మెడిసిన్ సౌకర్యం, ప్రత్యేక వైద్య సలహాలు అందించినట్లు చెప్పారు. పీఎంజేఏవై కార్డు నమోదు, తల్లీ, శిశు రక్షణ (ఎంసీపీ కార్డు) సేవలు అందించినట్లు తెలియజేశారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఎంపీహెచ్ఈవో భాస్కర్ ఎంపీహెచ్ఎస్ విజయ దుర్గా, సీహెచ్ఓ దేవా కుమారి,ఎన్.దివ్య, సమాధానం ఎఎన్ఎం చిత్ర కళ, జ్యోతి, శ్రీ వాణి ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్....






**వత్సవాయి,సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం భీమవరం గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పాల్గొని మొక్కలు నాటటం జరిగింది. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. బాలింతలకు శ్రీమంతం చేసి అక్షింతలు వేసి సన్మానించడం జరిగింది. అనంతరం విద్యార్థులు నిర్వహించిన అవగాహన ర్యాలీలో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య ) మాట్లాడుతూ ప్రతి గ్రామం, ప్రతి పట్టణం స్వచ్ఛంగా, హరితంగా ఉండేలా ప్రజలందరూ చైతన్యవంతులుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం ద్వారా శుభ్రమైన, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజల సహకారం లేకుండా ఏ కార్యక్రమమూ విజయవంతం కాదని, ప్రతి ఒక్కరూ శుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని సమాజానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యమంలా తీసుకుంటే, ఆంధ్రప్రదేశ్ నిజంగా స్వర్ణాంధ్రగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో లావణ్య కుమారి, ఆర్ డి ఓ బాలకృష్ణ, వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, ఎంపీడీవో నితిన్, ఏం ఈ ఓ నాగరాజు, సర్పంచ్ కారుపాటి మాధురి, ఎంపీపీ కొలుసు రమాదేవి, విజయ డైరీ డైరెక్టర్ ఇంజం రామారావు, సొసైటీ చైర్మన్ ఇధైయితుల్లా, మండల సమైక్య అధ్యక్షురాలు సాగర్ల కృష్ణవేణి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతను అర్థం చేసుకోండి.. అమలుపరచండి.. అమ్మ దయ పొందండి..




**విజయవాడ, మేజర్ న్యూస్ :** దసరా మహోత్సవాల విధుల నిర్వహణలో ముందుగా అప్పగించిన బాధ్యతలను సరైన విధంగా అర్థంచేసుకొని క్షేత్రస్థాయిలో అమలు చేయడం ద్వారా సామాన్య ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలందించి.. అమ్మ దయ పొందాలని.. అప్పుడే విధుల నిర్వహణకు సార్థకత లభిస్తుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో దసరా మహోత్సవాల విధుల నిర్వహణపై జిల్లా అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి సెక్టార్ లోను జిల్లా అధికారులు, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్యం, వీఎంసీ.. ఇలా వివిధ శాఖల సిబ్బంది మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి అధికారికి ఆ సెక్టార్ గురించి స్పష్టమైన అవగాహన ఉండాలని చెప్పారు. ఆయా సెక్టార్లలో ఎలాంటి ఇబ్బంది వచ్చినా తక్షణమే స్పందించి కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సమాచారమివ్వాలని.. యుద్ధప్రాతిపదికన సమస్య పరిష్కారానికి చొరవచూపాలన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో సమన్వయం పరంగా ఇబ్బందిలేకుండా చూసుకోవాలన్నారు. అయిదు నిమిషాల ముందే డ్యూటీ పాయింట్‌కు చేరుకొని ముందు షిఫ్ట్ ఆఫీసర్‌ను రిలీవ్ చేయాలన్నారు. ఆయా సెక్టార్లపై సెక్టార్ ఇన్‌ఛార్జ్‌లకు, సిబ్బందికి స్పష్టమైన మైండ్ మ్యాప్‌తో అవగాహన కలిగి ఉండాలన్నారు. ముందు జాగ్రత్తగా అత్యవసర ప్రణాళికను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆయా సెక్టార్లలో అనుమానాస్పద, ఉత్సవాలకు విఘాతం కలిగించే పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వృద్ధులు, మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం లభించేలా అందుబాటులో ఉన్న అన్ని వనరులను ఉపయోగించుకునేలా చూడాలన్నారు. వారికి అవసరమైన సహాయసహకారాలు అందించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

**36 సెక్టార్ ఇన్‌ఛార్జులు, సిబ్బంది దృష్టిసారించాల్సిన అంశాలు:**

సెక్టార్ బాధ్యతలు చూస్తున్న ఇన్‌ఛార్జులు, సిబ్బంది ముఖ్యంగా భక్తుల భద్రత, సురక్షిత తాగునీరు, శుభ్రమైన ఆహారం, ఆహ్లాదకర పరిసరాలు, సురక్షిత క్యూలైన్లు, మహిళల భద్రత, చిన్నారుల భద్రత, సూచిక బోర్డులు, సమాచార బోర్డులు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్, మతసామరస్యాన్ని ప్రోత్సహించడం వంటివాటిపై దృష్టిసారించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఎప్పటికప్పుడు భక్తులతో మాట్లాడి సౌకర్యాలపై ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని.. వారి ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఏవైనా సరిదిద్దుకోవాల్సిన అంశాలు ఉంటే వెంటనే చక్కదిద్దాలన్నారు. ప్రతి సెక్టార్‌కూ ఆ ప్రాంత పరిస్థితుల ఆధారంగా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా భక్తులకు ఇబ్బందిలేకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. మైకు, ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్, అత్యవసర ఫోన్ నంబర్లు, పార్కింగ్ స్థలాల జాబితా, వీఐపీ బోర్డింగ్ ప్రాంతాల జాబితాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. భక్తుల క్షేమం, భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు సూచనలు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా సమష్టిగా పనిచేయాల్సిన అవసరముందని సీపీ రాజశేఖరబాబు పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, ఆర్‌డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్తకు ఎమ్మెల్యే కాగిత ఆర్థిక సాయం

**పెడన, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని తమ పార్టీ నాయకులు తనకు తెలపడంతో ఆ సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు ఆర్థిక సహాయం అందించామని నియోజవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు అతని నివాసం వద్దకు వెళ్లి కొంత నగదు నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ టీడీపీ సీనియర్ కార్యకర్త రెండవ వార్డు నివాసితులు చేనేత కార్మికులు భట్ట అమృత రావు 63 అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకుని,గుడివీధి లోని వారి స్వగృహం వద్ద కలిసి ఆరోగ్య పరిస్తితి పై ఆరా తెలుసుకుని,మనో ధైర్యం చెప్పి సుమారు 11 వేలు నగదు, రెండు నెలల నిత్యవసర పచారీ సరుకులు,పండ్లను వారి కుటుంబ సభ్యులకు అందించామన్నారు. దీంతో స్థానిక నాయకులు ఆ కుటుంబానికి నేనున్నా అనే భరోసా ఇచ్చిన మా ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నకి ప్రత్యేక కృత్షతలు, ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పట్టణ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య, శ్రీనివాస్ వీణం, కుర్మా



శివానందరావు, శనాపతి అజయ్,గుల్లంకి మాధవరావు,పిచ్చుక విజయ్ కుమార్,నల్ల సాయిబాబు,బుజ్జి వీణం, వీణం అయ్యప్ప, పట్టిసపు పవన్ కళ్యాణ్, వుమ్మిటి లింగేశ్వరరావు, నల్ల వినాయకరావు, పేరక నాగరాజు, పట్టణ కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.



## వెంకటేశ్వరుని భక్తులకు అన్నసమారాధన

**గుడ్లవల్లేరు సెప్టెంబరు 20 మేజర్ న్యూస్:** డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల తాకిడి అధికమైంది. శనివారం దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెయిల్ ప్రతినిధి పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మెయిల్ మేనేజింగ్ డైరెక్టర్ పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థికసాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. 8వేల మంది భక్తులు అన్నప్రసాదాల్ని స్వీకరించారన్నారు. స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి వేలాది మంది భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి తీర్థప్రసాదాల్ని భక్తులు స్వీకరించారు. స్వామివారి పూజా కార్యక్రమాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో పాఠశాలకు ఆట వస్తువులు అందజేసిన ఎమ్మెల్యే

**వత్సవాయి,సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** మండలంలో భీమవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ విద్యార్థుల కోసం తన సొంత ఖర్చుతో వాలీబాల్స్, వాలీబాల్ నెట్స్, క్యారమ్ బోర్డులు, చెస్ బోర్డులు, టెన్నికాయిడ్ రాకెట్లు, నెట్స్, షటిల్ బ్యాట్స్, షటిల్ నెట్స్, స్కిప్పింగ్ రోప్స్ వంటి ఆట వస్తువులను జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తన సొంత ఖర్చులతో ఆట వస్తువులను కొని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూవిద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధి కోసం క్రీడలు ఎంతో ఉపయోగకరమైనవి. చదువు ఎంత ముఖ్యమో, క్రీడలు కూడా అంతే ముఖ్యమని గుర్తుంచుకోవాలి. ఆటల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, ఓర్పు, ధైర్యం వంటి విలువలు మనలో పెరుగుతాయి. ఇవన్నీ మీ భవిష్యత్తు విజయానికి పునాది అవుతాయి అని అన్నారు.మీరు ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక ఆదర్శాన్ని ఎంచుకోవాలి. ఎవరికైనా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రేరణ కావచ్చు, మరొకరికి పి.వి. సింధు లేదా సచిన్ టెండూల్కర్ క్రీడలలో ఆదర్శం కావచ్చు, ఇంకొందరికి మీ గురువులు ఆదర్శం కావచ్చు. ఎవరినైనా



ఆదర్శంగా తీసుకొని, వారి మార్గంలో కృషి చేస్తే తప్పకుండా మీరు మీ లక్ష్యాలను సాధిస్తారన్నారు. ప్రభుత్వం మీ కోసం అనేక పథకాలు అమలు చేస్తోంది. వాటిని సద్వినియోగం చేసుకొని మీ తల్లిదండ్రులకు, గురువులకు గౌరవం తెచ్చి, మన సమాజాన్ని, మన రాష్ట్రాన్ని గర్వపడేలా చేయండి అని అన్నారు. మీలో ప్రతిభ కనబరిస్తే రాబోయే రోజుల్లో ఈ స్కూల్ నుండి డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు, నాయకులు పుట్టుకొస్తారని నేను విశ్వసిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు,ఎం ఈ ఓ నాగరాజు,మండల సమైక్య అధ్యక్షురాలు సాగర్ల కృష్ణవేణి, షేక్ ఇదైతుల్లా, షేక్ జానీ, షేక్ మజీద్, వంగూరి కోటేశ్వరరావు, వసంత శ్రీనివాసరావు, గడ్డిపర్తి రాంబాబు, కాశీం అలీ, ధర్మయ్య, వేమవరపు రాజు, షేక్ బాజీ, కారుపాటి ఏసుబాబు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భోజనం బాగోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన



**పెనుగంచిప్రోలు,సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** మధ్యాహ్నం భోజనం బాగాలేదని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో అనిగండ్లపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం బాగోకపోవడంతో గత వారం రోజులుగా మధ్యాహ్నం భోజనం విద్యార్థులు తినకుండా సాయంత్రం వరకు ఉపవాసం ఉండాల్సి వస్తుందని విద్యార్థులు తల్లిదండ్రులకు తెలపడంతో శనివారం మధ్యాహ్నం భోజనం తల్లిదండ్రులు పరిశీలించారు. భోజనంతో పాటుగా తినే కూర పూర్తిగా మాడిపోవడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు.ఉన్నతాధికారులు స్పందించి వంట ఏజెన్సీని మారుస్తామని హామీ ఇవ్వడంతో తల్లిదండ్రులు ఆందోళన విరమించారు.

## జ్యోతిర్మయిలో ముందస్తు దసరా మహోత్సవాలు



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** దసరా పండుగను పురస్కరించుకుని ఎవరెవరు గ్రామంలోని జ్యోతిర్మయి విద్యానికేతన్ లో అంగరంగ వైభవంగా బతుకమ్మల మహోత్సవాన్ని బాలికలు, ఉపాధ్యాయినీలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం ఆ పాఠశాల హెడ్ మిస్ట్రెస్ వల్లాపురపు సులోచనారాణి ఆధ్వర్యంలో దసరా సంబరాలు ఘనంగా నిర్వహించటమైనది. ఈసందర్భంగా పాఠశాల లోని విద్యార్థినిలచే బ్రతుకమ్మలను ఆడించమైనది. తదనంతరం పిల్లలు ఉత్సాహంగా కోలాటం వేసినారు. ఈకార్యక్రమంలో ఆ పాఠశాల కరస్పాండెంట్ అండ్ సెక్రెటరీ వల్లాపురపు వెంకట బాబు మాట్లాడుతూ చిన్నతనంనుండే విద్యార్థులు మన పండుగలు వాటి విశిష్టతలను తెలుసుకొని మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల వాహనాలలో వెళ్లి బతుకమ్మలను నిమజ్జనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో టీచర్లు మార్కాపురపు.విజయ, చింతమాల రాణి, జిడుగు సంధ్య,పూజిత,సౌజన్య జగదీష్ ఆయా విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు గ్రామీణ కృషి అనుభవ పై అవగాహన



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ను శనివారం విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డా. శివనారాయణ, సహ పరిశోధనా సంచాలకులు డా. దుర్గా ప్రసాద్ సందర్శించారు. ఘంటసాలలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులకు గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమం యొక్క ప్రణాళిక విధానాలను, ఆచరించాల్సిన మెళకువలను వివరించారు. కేవికే లో ప్రస్తుతం సేంద్రీయ వ్యవసాయ విధానంలో వరి సాగుచేస్తున్న పొలాన్ని సందర్శించారు. ఈ పొలం జాతీయ సేంద్రీయ ఉత్పత్తి గా నమోదు చేయబడిందని సుధా రాణి విచ్చేసిన అధికారులకు తెలిపారు. వినూత్నంగా కేవికేలో సేంద్రీయ విధానాన్ని మొదలు పెట్టినందుకు సమన్వయ కర్త సుధారాణిని సిబ్బందిని అభినందించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థినులకు, గృహ విజ్ఞాన కళాశాల విద్యార్థినులకు తగు సూచనలు సలహాలను అందించారు. కేవికే లో నీ ప్రదర్శనా యూనిట్లను మెరుగు పరిచి రైతులకు మరింత చేరువలో సేవలను అందించాలని సూచించారు.3 వ శనివారం పురస్కరించుకుని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కేవికే ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన కలిగి ఉండాలి



**సామాజిక భద్రతా పథకాలను వినియోగించుకోవాలి**

**యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎం.వి.మంజీరా**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** విద్యార్థులు అందరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి, సామాజిక భద్రతా పథకాలను వినియోగించుకోవాలి అని యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎం.వి.మంజీరా అన్నారు. విజయవాడ మండలంలో ఫ్యూచర్ పాత్ ఇఎం స్కూల్ లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అధితిధిగా పాల్గొన్న సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఆంజినేయులు మాట్లాడుతూ ఫైనాన్షియల్ లిట్రసీ, ఫైనాన్సియల్ ఇంక్లూషన్ పట్ల అవగాహన కలిపించారు. విద్యార్థులందరూ ఆర్థిక క్రమశిక్షణని చిన్నతనం నుంచి అలవర్చుకోవాలి అని బ్యాంకులలో లభించే అనేక రకమైన సేవలు గురించి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంకి హాజరైన ఇండియన్ బ్యాంకు మేనేజర్ పంకజ్ కుమార్ బ్యాంకింగ్ సెక్టర్స్‌లో డబ్బులు వినియోగించడం, సేవింగ్స్ గుర్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫ్యూచర్ పాత ఇఎం స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థులు ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ వై.బాబురావు మాట్లాడుతూ సేవింగ్స్, విద్యాలక్ష్మి పోర్టల్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరొక రిసోర్స్ పర్సన్ ఆషా మాట్లాడుతూ కేవైసీ, పిన్ నెంబర్లను, ఓటిపి లాంటి వివరాలను ఇతరులకు తెలియజేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రైనర్ ఎం. ప్రశాంత్ మాట్లాడుతూ బ్యాంకులు అందించేటువంటి ఇన్సూరెన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా పిఎంఎస్ బివై, పిఎంజెజెబివై మీ తల్లిదండ్రులు అందరూ కూడా తప్పకుండా బ్యాంకులో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా మరో ట్రైనర్ సిహెచ్. చక్రవర్తి మాట్లాడుతూ ప్రజలందరికీ విద్యార్థులందరికీ పొదుపు అనేది చాలా ముఖ్యమని పొదుపు చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శరవేగంగా దసరా సరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లు








**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** దసరా సరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లలో ఎటువంటి లోపం ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్చయం అన్నారు. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణవేణి ఘాట్, భవాని ఘాట్, పున్నమి ఘాట్, కెనాల్ రోడ్, వినాయకుని గుడి, వన్ టౌన్ ప్రాంతాలు పర్యటించి దసరా శరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రపంచ వ్యాప్తం గా వచ్చే అమ్మవారి భక్తులకు ఎటువంటి లోపం ఉండరాదని, విజయవాడ నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేసే వసతులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యం ఏ పాయింట్ల వద్ద కల్పిస్తున్నారు క్యూలైన్ల వద్ద సౌకర్యాలు, పారిశుధ్య నిర్వహణ, ఉచిత చెప్పుల స్టాండ్, మరుగుదొడ్ల పాయింట్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కన్వేయర్ బెల్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వాడకం కచ్చితంగా తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణం నుండి సైక్లతాన్ ను జిల్లా కలెక్టర్ స్వయంగా సైకిల్ తొక్కుతూ ప్రారంభించారు. ఈ సైకిల్ ర్యాలీ రహదారులు భవనాలు అతిథి గృహం, పరాసుపేట, చిలకలపూడి మీదుగా మంగినపూడి బీచ్ చేరుకున్నది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 17వ తేదీ నుండి వచ్చే అక్టోబర్ నెల 2 వ తేదీ వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా కలెక్టరేట్ నుండి మంగినపూడి బీచ్ వరకు సైక్లోథాన్ కార్యక్రమాన్ని చేపట్టి స్వచ్ఛత గురించి అవగాహన కల్పిస్తూ మంగినపూడి బీచ్ లో తీరప్రాంత పరిశుభ్రత దినోత్సవంగా పాటించడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మునిసిపాలిటీ, గ్రామపంచాయతీ సిబ్బందికి అందజేయాలన్నారు. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వాడకాన్ని కచ్చితంగా తగ్గించి రానున్న పర్యావరణ ముప్పును నివారించాలన్నారు. స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులు, విద్యార్థులు కలిసి మంగినపూడి బీచ్ లో చెత్తాచెదారాలను తొలగించి పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ బాపిరాజు,సహాయ కమిషనర్ గోపాలరావు, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ శ్రీనివాస్, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్ డివిజివో ఝాన్సీ లక్ష్మి, సమాచార పౌర సంబంధాల శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్ పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** శనివారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని, పింగళి వెంకయ్య సమావేశం మందిరంలో స్వాస్థనారి ససక్త పరివార అభియాన్, కార్యక్రమంలో భాగంగా, ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో వివిధ శాఖలలో పనిచేయుచున్న మహిళలందరికీ, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలందరినీ ఉద్దేశించి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ మాచర్ల సుహాసిని మాట్లాడుతూ స్త్రీలందరూ వారి ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వారి ఆరోగ్యమే వారి కుటుంబానికి సంపూర్ణ రక్షా అని, తద్వారా ఆ కుటుంబానికే కాకుండా సమాజానికి కూడా మంచి మేలు జరుగుతుందని, కావున ప్రతి ఒక్క స్త్రీ తన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మరి ముఖ్యంగా ప్రతి స్త్రీ వివిధ రకాల పరీక్షలతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ కూడా తప్పనిసరిగా చేయించుకోవాలని, తెలిపారు.ఈ స్వస్థనారి ససక్త పరివార్ అభియాన్, కార్యక్రమమును జిల్లాలో ఉన్న ప్రతి మహిళ తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని, తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంను పరిశీలించుటకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలకియా విచ్చేశారు.

## బెరాకా మినిస్ట్రీస్ సంస్థ అధినేత డాక్టర్ బి ఎస్ కిరణ్ పాల్ గొప్ప మానవతావాది : మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బెరాకా మినిస్ట్రీస్ సేవలు అనన్య సామాన్యమని, ఆ సంస్థ అధినేత డాక్టర్ బి ఎస్ కిరణ్ పాల్ గొప్ప మానవతావాది అని, సహనం, శాంతి,పరోపకారం, దయార్ద్ర హృదయం సేవాగుణం, మూర్తిభవించిన మహోన్నత వ్యక్తి అని రాష్ట్ర గనులు భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు.ఆపదలో ఉన్నవారికి, అన్నార్తులకు, విద్యకు సహాయం కోరిన వారిని బెరాకా మినిస్ట్రీస్ సంస్థ తన అక్కున చేర్చుకుంటుందని, కిరణ్ పాల్ ఔదార్యం సంస్థకు ఎంతగానో దోహదపడుతోందని మంత్రి రవీంద్ర అన్నారు. బెరాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర చేతులు మీదుగా విద్య, ఆరోగ్యం కోసం 20 మందికి ఆర్థిక సహాయంగా 11లక్షల రూపాయల చెక్కులను అందించారు. కంప్యూటర్ పరికరాలను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా బెరాకా మినిస్ట్రీస్ సంస్థ ద్వారా డాక్టర్ బి ఎస్ కిరణ్ పాల్ చేస్తున్న సేవలను మంత్రి ప్రశంసిస్తూ ఈ సేవలను ఇలాగే కొనసాగించాలని, ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, తెలుగుదేశం కూటమి నాయకులు పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.




**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999